# కర్మసన్యాసయోగం



అరిపిరాల సువర్ణ

"శ్రీ రామ రామేతి రమే రామే మనోరమే సహస్ర నామతుల్యం శ్రీరామ నామ వరాననే అంటూ పూజా గృహంలో నుంచి పొద్దున్నే భగవంతుని స్తుతిస్తూ పాడే శివరాముడి కంఠంలోని గాన మాధుర్యంలోని తియ్యదనం ఆ గృహమంతా వ్యాపిస్తోంది

వంటింట్లో కాత్యాయినమ్మ నేతిలో జీడిపప్పు బంగారు వన్నెలో వేయించి అంతకు ముందే చేసి పొయ్యి మీద నుంచి దించి పెట్టిన చక్రపొంగలిలో వేసి కలుపుతూ వాడి పూజ అయిపోవచ్చిందల్లే వుందే అనుకుంటూ నైవేద్యం గిన్నెను పూజా గృహంలోకి తీసికెడుతోంది హాలులో కూర్చుని పేపరు చూస్తున్న నటరాజశాస్త్రి భార్య నైవేద్యాన్ని తీసికెళ్లడం చూసి పేపరు నాలుగుగా మడిచి టేబులు మీద పడేసి సోఫాలో నుంచి లేచి భార్య వెనకాలే పూజా మందిరంలోకి వెడుతున్నాడు

మేడ మీది వరండాలో వ్యాయామం చేస్తున్న పని చెయ్యడం ఆపి ఒంటికి పట్టిన చెమటలను తుండు గుడ్డతో తుడుచుకుంటూ కిందికి దిగి వచ్చి బాత్ రూమ్‌లోకి వెళ్లాడు స్నానం చేసేందుకు పణి స్నానం చేసి దోవతి కట్టుక్కుని అతను పూజా మందిరంలోకి వచ్చేసరికి శివరాముడు దేముడికి కర్పూర హారతి ఇచ్చి కర చరణ కృతంవా, కర్మ వాక్కాయ జంవా, మాన సంహాపరాదం అంటూ పాడే కొడుకు కంఠంతో కాత్యాయనమ్మ తన గొంతుక కలుపుతుంది

అది ఆ ఇంట పొద్దున్నే జరిగే కార్యక్రమం

కాత్యాయనమ్మ తన కంట నీరు బయటకు రానీయకుండా నైవేద్యం పెట్టిన చక్రపొంగలి గిన్నెను తీసుకొచ్చి డైనింగ్ హాలులోని డైనింగ్ టేబులు మీద పెట్టింది భార్య కంట తడి చూసిన నటరాజ శాస్త్రి ఆమెను ఓదార్చుతున్నట్లుగా ఆమె భుజం మీద చెయ్యి వేసారు ఆమె ప్లేటులో వేసిచ్చిన ప్రసాదాన్ని తీసుకుని హాలులోకి వచ్చి సోఫాలో కూర్చుని నైవేద్యాన్ని కళ్ళకద్దుకుని తింటున్నారు

అద్దం ముందర నిల్చుని తల దువ్వుకుంటున్న పణి దువ్వుకోడం అయిపోగానే తను తల్లి దగ్గర నుంచి ప్రసాదం తెచ్చుకుని హాలులోకి వచ్చి తండ్రి పక్కనే కూర్చుంటూ నాన్నా చంద్రమోహన్ అంకుల్ బెంగుళూరు నుంచి రేపు పొద్దున కర్నాటకా ఎక్స్‌ప్రెస్‌కి వస్తున్నారు కదూ? అంటూ అడిగాడు

ఆ ఆ అవును నువ్వే సికిందరాబాద్ స్టేషన్‌కి వెళ్లి వాళ్లని రిసీవ్ చేసుకు ఇంటికి తీసుకురావాలి అప్పుడే హాలులోకి వస్తున్న శివరాముడు ఆ మాటలు విని అమ్మా రేపు నన్ను ఇంకా తొందరగా లేపమ్మా! తొందరగా పూజ చేస్తాను అన్నాడు తల్లితో అట్లాగే రా నాయనా! నేను తొందరగా నైవేద్యం వండుతాను అంది కాత్యాయినమ్మ

శివరాముడు ఎంత ఆనందోత్సాహాలతోను

బక్తి శ్రద్ధలతోను దేముడికి పూజ చేస్తున్నాడో అంతకు రెట్టింపు దుఃఖాన్ని అనుబవిస్తున్నారు అతని తల్లిదండ్రులు

వాళ్ల వంశంలో తరం విడిచి తరంలో పుట్టిన వాళ్లలో ఒకరు చిన్నతనంలోనే సన్యసించడం కొన్ని తరాల నుంచి వంశపారంపర్యంగా వస్తోంది నటరాజ శాస్త్రి కాత్యాయిని దంపతులకు తొలి చూలు, మలి చూలు మగపిల్లలు పుట్టగానే వాళ్లలో ఒకరు సన్యాసుల్లో కలుస్తారని నిర్ధారించుకున్నారు

రెండేళ్ల కిందట హఠాత్తుగా స్నేహితులింటికి వెళ్లి తిరిగొచ్చిన శివరాముడు తల్లితో అమ్మా మనింట్లో దేముడి పూజ చెయ్యడం లేదెందుకని? అంటూ అడిగిన ప్రశ్నకి కాత్యాయినమ్మ నిర్ఘాంత పోయింది

ఆ ఏమిటి పూజా? నేను చేస్తూనే వున్నానుగా రోజూ! బర్త వంక దిగులుగా చూసింది కాత్యాయిని ఆయన కొడుకు మాటలకు ఆశ్చర్యపోయారు

నేను శ్యామ్ వూరికి వెళ్లానుగా అమ్మా! వాళ్లింట్లో వాళ్ల అమ్మా నాన్నలు రోజూ రెండు గంటలసేపు ఎంతో బక్తి శ్రద్ధలతో పూజ చేస్తున్నది చూసి నేను పరవశించిపోయానమ్మా! వాళ్ల పూజాగృహంలో కాలు పెడితేనే బక్తి బావంతో ఒళ్లంతా పులకరించిపోయిందమ్మా నాకు రోజు పసుపుకుంకాలతో అష్టోత్తరం, సహస్రనామాలతో పూజ చేస్తారమ్మా! దగ దగలాడే ఆ పూజా విగ్రహాలు, దేముని పటాలు మంచి గంధం, వూదువత్తుల పరిమళాలు అబ్బ! ఎంత బక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు రోజూ నాన్నా, మీరెందుకు చెయ్యరు నాన్నా పూజ ?


నాకవన్ని చెయ్యడం తెలియదురా! అయినా అంతంతసేపు పూజలు చేస్తూ కూర్చునేందుకు నాకు టైమెక్కడుందిరా బాబూ! కొడుక్కి సమాధానం చెప్పారు నటరాజ శాస్త్రి

ఇంకపైన నేను చేస్తాను నాన్నా పూజలు రోజూ ఇవిగో పూజా విదానము, అష్టోత్తరాలు, సహస్ర నామాలు, మంత్రపుష్పం పుస్తకాలన్ని శ్యామ్ వాళ్ల నాన్న చేత కొనిపించుకుని తెచ్చాను మన తోటలో మందార, నందివర్ధనం బొగడ వంటి దేముడికి పూజ చేసే పూలచెట్లన్నీ వున్నయ్యి తెల్లవారు ఝామునే రోజూ లేచి పూలు కోసి నేను పూజ చేస్తాను అమ్మా నువ్వు రోజూ ఏదైనా నైవేద్యం వండమ్మా

మనసులోని బాద అణుచుకుంటూ అట్లాగేరా శివా! అంది ఆ తల్లి ఎమ్ ఎస్ సి పాసై కాలేజిలో లెక్చరర్ పనిచేస్తున్న ఇరవై నాలుగేళ్ల కొడుకు మాట్లాడవలసిన మాటలేనా ఇవి అనుకుంది కాత్యాయనమ్మ రెండో కొడుకు ఫణి ఆ సంవత్సరమే పోస్టుగ్రాడ్యుయేటు పట్టం తీసుకుని బాంకు ఉద్యోగానికి పరీక్ష వ్రాసాడు శివరాముడు సన్నగా, పొట్టిగా, వుండి అతి మెల్లిగా మాట్లాడతాడు ఫణి అందుకు పూర్తి విరుద్ధంగా రాజఠీవితో వుట్టిపడుతూంటాడు

శివరాముడు తెల్లవారు ఝామునే లేచి స్నానం చేసి సుచిగా తోటలోకి వెళ్లి పూలు కోస్తుండగానే కాత్యాయనమ్మ లేచి పూజాగృహం పరిశుభ్రం చేసి, పూజకి అన్నీ సిద్ధం చేసి స్నానం చేయడానికి వెడుతుంది శివరాముడు పూలతో అందులో ప్రవేశించి టేప్ రికార్డర్‌లో పూజా కాసెట్‌లు, స్తోత్ర కాసెట్‌లు పెట్టి తను పుస్తకం పెట్టుకుని టేప్ రికార్డర్‌తో పాటు పుస్తకంలో చూస్తూ చదువుతూ పూజ చేస్తాడు రెండు మూడు నెలలు అట్లా చెయ్యగానే అవన్నీ శివరాముడికి కంఠతా వచ్చేసినయ్యి ఇప్పుడు టేప్ రికార్డరు, పుస్తకాలు లేకుండానే పూజ చేస్తున్నాడు శివరాముడు

స్నానం చేసి కాత్యాయనమ్మ నైవేద్యం వండి కొడుకు పూజ పూర్తి చేసేంతలోగా తీసుకొచ్చి పెడుతుంది కర్పూర హారతి ఇచ్చే సమయానికి నటరాజ శాస్త్రి, ఫణికూడ పూజా మందిరానికి


"గంగిరెద్దు మేళం" చిత్రకారుడు దేవు దీక్షితులు

చేరుకుంటారు విధిని తప్పించడం ఎవరి తరం కాదని తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు కొడుకు మార్గానికి అడ్డు రాకుండా తామే కొడుకు మార్గంలో నడిచేందుకు అలవాటు పడిపోయారు

రెండు సంవత్సరాల నుంచి రోజూ ప్రొద్దున్నే శివరాముడి కంఠస్వరంలో నుంచి వెలువడే భక్తి శ్లోకాలు వినేందుకు ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులే కాక, తోటమాలితో సహా మిగిలిన పని వాళ్లందరు చెవులు దోర పెట్టుకు ఎదురు చూసేందుకు అలవాటు పడిపోయారు

ఫణి బాంకు పరీక్షలో ఉత్తీర్ణుడై ఇంటర్వ్యూలో, నెగ్గి బాంకులో ఆపీసరు ఉద్యోగం సంపాదించుకున్నాడు

పెళ్ళి వయస్సులో వుండి మంచి హోదా కలిగిన పదవులలో వున్న కొడుకులు తల్లిదండ్రులను ఆడపిల్లల తండ్రులు వదిలిపెడతారా? వాళ్ళు కోరినంత కట్నం ఇచ్చి తమ పిల్లల్ని ఇస్తామంటూ ఆడపిల్లల వాళ్ళు నటరాజ శాస్త్రి దంపతుల చుట్టూ తిరగడం మొదలుపెట్టారు వాళ్లకి తమ పరిస్థితిని ఎట్లావివరించి చెప్పాలో ఆ దంపతులకు అర్థం కాలేదు అట్లాంటి పరిస్థితిలోనే వాళ్ల బాల్య స్నేహితుడైన చంద్రమోహన్ తన కూతురు రమతో బెంగుళూరు నుంచి వస్తున్నట్లుగా టెలిగ్రాము ఇచ్చాడు

చంద్రమోహన్ గొప్ప స్పేస్ సైంటిస్ట్ బెంగుళూరు 'ఇస్రో'లో సైంటిస్టుగా పనిచేస్తున్నాడు విజయవాడ దగ్గర ఆయనకి కొన్ని భూములున్నయ్యి

కాత్యాయినీ చంద్ర తన కూతుర్ని మనింట్లో వుంచి విజయవాడ వెళ్లి రావాలనుకుంటున్నాడు. పది రోజుల కిందట రాసిన ఉత్తరంలోని సంగతి బార్య చెవిన వేశాడు నటరాజ శాస్త్రి

ఆ వార్త ఆమెకి చాల సంతోషాన్ని కలుగచేసింది ఆహా! అట్లాగా! మంచిదే! తల్లి లేని పిల్ల ఇప్పుడు రమకి ఇరవైఏళ్ళుండ వచ్చు ననుకుంటాను ఇంతకి ఆయన విజయవాడ ఎందుకెడుతున్నట్లు?

'నాలుగు సంవత్సరాల నుంచి కౌలుదార్లు పంట డబ్బు పంపడంలేదు ఎవరో మధ్యవర్తి ఆ పొలానికి మంచి ధర పలుకుతోందని వ్రాసాడుట వీడు వెళ్లి వాటిని అమ్మేసి వస్తాడట

ఆరు సంవత్సరాల కిందట రమ తల్లి పోయినప్పుడు చూడడమే మళ్లీ చూడనేలేదు అప్పుడు రమకి పద్నాలుగో పదిహేనో ఏళ్ళు వుంటయ్యి పాపం అంత చిన్న వయస్సులో తల్లి పోవటమే కాక ఇంటి బాద్యతంతా ఆ పిల్ల మీదే పడింది చాల చక్కగా కుందనం బొమ్మలా వుండేది

ఇప్పుడెట్లా వుందో ఏమిటో! ఆమెలోని మాతృ హృదయం బాదతో తల్లడిల్లింది

మర్నాడు పొద్దున శివరాముడు ఇంకా పూజ

చేస్తూండగానే వాకిట్లో టాక్సి వచ్చి ఆగింది టాక్సీలో నుంచి దిగిన వాళ్ళని శివరాముడు మదుర కంఠస్వరం సాంబ్రాణి కడ్డీల పరిమళాలు ఆహ్వానించినయ్యి

రారా చంద్రా! రామ్మా రమా నటరాజ శాస్త్రి వాళ్ళిద్దరిని ఆహ్వానిస్తూ స్నేహితుడి భుజం మీద చెయ్యి వేసి ఆప్యాయంగా లోపలికి తీసుకొచ్చారు

బాటిల్ గ్రీన్ విమల్ చీర కట్టుకుని ఒక చేత్తో చిన్న సూట్‌కేసు పట్టుకుని, భుజానికి వానిటి బాగ్ తగిలించుకుని లోపలికొస్తున్న రమను చూస్తూ ఆదరంగా రా అమ్మా రా! ప్రయాణం సుఖంగా జరిగిందా? అంటూ ఆహ్వానిస్తూ ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేసింది కాత్యాయినమ్మ

యత్ర యత్ర రఘునాద కీర్తనం తత్ర తత్ర బాష్పవారి పరిపూర్ణ లోచనం ' పూజ మహా జోరుగా చేస్తున్నారే ఎవరో కాని! అన్న చంద్రమోహన్‌తో ఎవరో ఏమిటి? మా పెద్దవాడే! అంటూ గర్వంగా చెప్పాడు నటరాజ శాస్త్రి

ఏమిటేమిటి ? మీ వాడే ఆ పాడేది! ఆహా ఏం భక్తిరసం పొంగి పొర్లుతోంది! ఆశ్చర్యపోతున్న స్నేహితునితో పద, హారతి తీసుకుందాం అనగానే సోఫాలో కూర్చుని బూట్లు విప్పుకుని నటరాజశాస్త్రిని అనుసరించాడు చంద్రమోహన్

టాక్సీలోని సామాను లోపల పెట్టించి ఫణి బాత్‌రూమ్ లోపలి కెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కొచ్చాడు

నువ్వు రామ్మా, హారతి తీసుకుందువుగాని కాత్యాయిని రమ లేత తమలపాకుల వంటి చేతి వేలు పట్టుకుంది అంటీ నేనింకా స్నానం చెయ్యలేదే! 'పరవాలేదు కాళ్ళు చేతులు కడుక్కున్నావుగా!పద" అంటూ రమని పూజా గృహంలోకి తీసికెళ్ళింది కాత్యాయిని

సిగ్గుపడుతూనే చిరునవ్వుతో శివరాముడు హారతి అందరికి చూపించి, ఏ ఆచ్ఛాదన లేని వీపుని, గుండెలను, నడుంకి కట్టుకున్న తుండు విప్పి కప్పుకున్నాడు రమ అక్కడ పూజ చేసిన పుష్పాలమీద నుంచి వచ్చే పరిమళాలను దీపారాదన వెలుగులను వెలిగే కళ్ళతో చూస్తూ తండ్రివంక

# సంక్రాంతి

సంక్రాంతి వచ్చింది-నవక్రాంతి తెచ్చింది
సంబరము చేదాము మనమందరము-నేడు
పేదల బాధలెల్ల తీరిపోవాలి
రైతుల గాదెలన్నీ నిండి వుండాలి
కార్మిక చక్రాలు ఎల్లప్పుడు తిరగాలి
రత్నాల రాసులే మన గనులు యివ్వాలి సం

రాతి గుండెలు కరుణ పువ్వులను పూయాలి
కమనీయ కవితలే కవులు వ్రాయాలి
సంగీత రవళులే గానాలు పాడాలి
ప్రకృతే పులకించి ఆమని కావాలి సం

సద్భావనలు కలిగి
సుఖశాంతులు పొంది
మనమెంతో హాయిగా
మనుగడను గడపాలి

సంక్రాంతి వచ్చింది సంబరము చేదాము
నవక్రాంతి తెచ్చింది మనకందరకు-నేడు

-సత్యశ్రీ

# కర్మసన్యాసయోగం

మెరిసే కళ్ళతో చూసింది కూతురి కళ్ళలోని మెరుపుకి ఆనందపడుతూ చంద్రమోహన్ స్నేహితుడితో కలిసి హాల్లోకి వచ్చి సోఫాలలో కూర్చున్నారు

స్నేహితు లిద్దరు మనసు విప్పి చిన్ననాటి విషయాలన్నీ మాట్లాడుకుంటూనే వున్నారు, కాత్యాయినమ్మ టిఫిన్ చల్లారి పోతుందని చెప్పేటంత వరకు!

రమ స్నానం చేసి పోచంపల్లి పట్టుచీర కట్టుకుని డైనింగ్ టేబులు దగ్గరకు వచ్చి తండ్రి పక్కనున్న కుర్చీలో కూర్చుంది

చాలు చాలమ్మా! పెసరట్లంటే మహా ఇష్టమె నాకు. అయినా నా జీర్ణకోసం ఇష్ట పడ్డం లేదే! కొసరి కొసరి వేస్తున్న కాత్యాయినమ్మతో అన్న చంద్రమోహన్ అమ్మా, నేను రేపు పొద్దున కృష్ణాకి విజయవాడ వెడుతున్నాను రేపేనా? నాలుగైదు రోజు లుండి వెళ్ళండన్నయ్యా! కాదు శో అమ్మా!నేను ఎంత తొందరగా వెడితే అంత మంచిది ఆ!ఇంతకి చెప్పడం మరిచేపోయాను రమని ఇక్కడే వుంచి వెడతాను. మీకేం ఇబ్బంది లేదుగా!

అయ్యో! ఎంత మాటన్నారు రమ మా ఇంట్లో వుండడం మా భాగ్యం కదూ! మీ అమ్మాయిని గురించి మీరేమి దిగులు పెట్టుకోకండి మీరు నిశ్చింతగా వెళ్ళి మీ పని పూర్తి చేసుకురండి

వురేయ్ చంద్రా! మీ చెల్లెలుకి కూతుళ్ళు లేరనే కొరత రమ వల్ల తీరుతుందిరా! అన్న నటరాజశాస్త్రి మాటలకు ఆయన కొడుకు లిద్దరు, కాత్యాయిని కూడా ఒప్పుకున్నట్లుగా చిరునవ్వు నవ్వారు

చాలమ్మా చాలు ఇంక వెయ్యకమ్మా! అదిగో చూడమ్మా రమ నావంక ఎట్లా చూస్తోందో! నోటికి రుచిగా వుంది కదా అని కాస్త ఎక్కువ తినడానిక వీల్లేదమ్మా! రమకి తల్లి పోయినాటికి పన్నెండేళ్ళు అప్పటి నుంచి అమ్మా నాన్నయై పెంచిన రమ ఇప్పుడు నాకు అమ్మా నాన్న అయిందమ్మా! డాక్టరు దీనికి బాగా బోధ చేసాడు అది పెట్టినంతే తినాలి గంట గంటకి రకరకాల బిళ్ళలు, గొట్టాలు వేసుకుంటూండాలి ఒక్కసారి వేసుకోవడం మరిచిపోయాననుకో! ఆ రోజు ఇంట్లో సత్యాగ్రహమే! కూతురు మీద నేరాలు చెప్తున్నట్లుగా వున్న ఆయన మాటలలో కూతురికి తన మీదెంత ప్రేమో అన్నట్లుగా వున్నయ్యి

'అందుకనేనా నన్ను మీతో తీసికెళ్ళ కుండా నన్నిక్కడ వదిలేసి మీరు మాత్రం వెడతానంటున్నారు అదేం వీలుకాదు నేను మీతో పాటు వచ్చే తీరుతాను " కూతురు మాటలలో తండ్రి మీద ప్రేమ పొంగి ప్రవహిస్తోంది

'వద్దు వద్దమ్మా! నేను నీకు ప్రామిస్ చేసానుగా! నువ్వు చెప్పిన రకాలే తింటూ వేళ తప్పకుండా

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్
వెల : 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్.ఎం.టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి చెయిన్ సిస్టమ్ కలిగినది. ఏడేళ్ళ గ్యారంటీ. కేవలం 25 రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.
ANITA TRADING Co.-(B)
P.O. Sheikhpura (MONGHYR)

గ్యాస్‌ట్రబుల్
కడుపునొప్పి
అజీర్ణవ్యాధులకు
కార్మిజాన్®
బిళ్లలు
అన్నిమందులషాపులలోదొరకును
సుదర్శన్‌ఫార్మా సీతన్నపేట విజయవాడ.2

ఆంధ్ర పత్రిక
దిన పత్రికలో
* మన సినిమాలు
* వింత యదార్థం
శీర్షికలు
చూస్తున్నారా ?

మందులు వేసుకుంటానని! నా శరీరాన్ని ఇంకా కొన్నాళ్ళ వరకు కాపాడు కోవలసిన బాధ్యత నాకుందమ్మా! నీకు పెళ్ళి చేసేటంత వరకు ఈ ఒంటికి ఏం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాను తల్లీ నువ్వేం దిగులు పెట్టుకోకు

రమకి కాత్యాయిని ఇల్లు తోట అంతా తిప్పి చూపించింది

రమ తండ్రికి కావాల్సిన బట్టలు మందులు సూట్ కేసులో సద్దింది

"కాత్యాయినీ చంద్రూకి మన మీద ఎంత నమ్మకమో చూసావా? వయస్సులో వున్న ఇద్దరు కొడుకులున్నారనే సంకోచం, భయం ఏమాత్రం లేకుండా వయస్సులో వున్న ఆడపిల్లను ఎంత ధైర్యంగా వదిలి వెళ్ళాడో చూడు అన్న భర్త మాటలకు తేలిగ్గా నవ్వేస్తూ మన అబ్బాయిలు ఎంత బుద్ధిమంతులైంది ఆయనకి బాగా తెలుసును అయినా మనం కాస్త జాగ్రత్తగా కనిపెడు తూండాలి ఆయన మన మీద పెద్ద బాధ్యతే పెట్టారు ."

ఆ అమ్మాయి చాల నిదానమంతురాలు, వినయ విధేయతలు కలది బెంగుళూరు లాంటి నగరంలో వుంటూ చదువుకున్నప్పటికి ఏ విరగబాటు లేదు ఏవేవో రకాల డ్రస్సులు వేసుకుని ఒళ్ళు కనిపించేట్లు తిరగకుండా ఎప్పుడు నిండైన చీరలోనే కనిపిస్తోంది

"ఆ ఆ అవును రమ మనింటికే కోడలుగా వస్తే బాగుండుననుందండీ మీరేమంటారు . ?

"నాకుండి మాత్రం ఏం ప్రయోజనం చేసుకునే అమ్మాయికి ఇచ్చే తండ్రికి వుండాలిగా!" కాత్యాయిని లేచి రాత్రి వంట చెయ్యడానికి వెళ్ళడంతో భార్యా భర్తల సంభాషణ అంతటితో ఆగిపోయింది

మొదట్లో ఒకటి రెండు రోజులు రమ కాస్త సంకోచంగా వున్నప్పటికి నాలుగో నాటి నుంచి బెరుకు పోయి వాళ్ళతో కలిసి పోయింది రమ చొరవగా వంటింట్లోకి వెళ్ళి కాత్యాయినమ్మకి వంటలో సాయం చేస్తున్నది రిటైరు అయిన నటరాజశాస్త్రితో పగలంతా ఛస్ ఆడుతుంది తెల్లవారు ఝామునే లేచి శివరాముడితో పాటు తోటలో పూలు కొయ్యడానికి వెడుతుంది. కోసిన పూలను మాలగా కట్టి పెడుతుంది దేముడికి వెయ్యడానికి పూజాగృహం పరిశుభ్రం చేసే పని కాత్యాయినికి తప్పించింది ఫణితో వ్యాయామము, వ్యాయామ పుస్తకాల గురించి చర్చించుతుంది. శివరాముడితో పాటూ శ్లోకాలు చదువుతుంది పూజచేసేటప్పుడు

"అంటీ ఇవ్వాళ టిఫిన్‌కి బిసిబేళాభాత్ చేస్తా" నంటుంది ఇంకో రోజు వాంగిభాత్ చేస్తా" నంటూ కన్నడిగుల వంటలన్నీ చేస్తూంటే మిగిలిన నలుగురు "సెభాష్! చాల రుచిగా వున్నయ్యి" అని మెచ్చుకుంటూ తింటున్నారు

"అంటీ మినపరొట్టె చెయ్యడం ఎట్లా, మినప సున్నుండలు ఎట్లా చేస్తారు, పెసరట్టు ఎట్లా చేస్తా'రంటూ ఆంధ్రుల వంటలన్నీ తను నేర్చుకుంది


ఒక రోజు హాల్లో అందరు కూర్చునుండగా రమ పాటలు ఎంత బాగా పాడుతుందో తెలుసునా? అన్న కాత్యాయినమ్మ రమ చేత పురందర దాసు కీర్తనలు, కొన్ని కన్నడ సినిమా పాటలు పాడించింది

'అరె రమ ఇంత బాగా పాడుతుందనే తెలీదే నాకు! సంగీతం నేర్చుకునుంటే ఎమ్ ఎల్ వసంతకుమారి, ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి, రాధా జయలక్ష్మిలను మించి పోయేది " అని మెచ్చుకున్నారు నటరాజశాస్త్రి

ప్రతి రోజూ సాయంత్రాలు ఒకనాడు బిర్లా మందిర్‌కని, ఇంకో రోజు గండిపేట, మంచి సినిమాలుకి వెడుతూండేవారు రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమాలకి వెడుతూండేవారు నల్లకుంటలోని శంకరమఠంలో జరిగే వేదాంతోపన్యాసాలకు నటరాజశాస్త్రి దంపతులు రమ తీసి కెడుతూండేవారు సాలార్‌జంగ్ మ్యూజియమ్, నెహ్రూ జూ పార్క్‌కి తీసికెళ్ళి చూపించు కొచ్చారు అక్కడి విశేషాలన్నీ రమ ఎంతో ఉత్సాహంతో పరిశీలించేది రమ తండ్రి చంద్రమోహన్ దగ్గర నుంచి తరచు ఉత్తరాలు వస్తూనే వున్నయ్యి ప్రతి ఉత్తరంలో పని అయిపోవచ్చింది నాలుగు రోజులలో బయలుదేరి వస్తున్నా'నని, అదిగో, ఇదిగోనని మూడు నెలలు గడిచి పోయినయ్యి.

ఎన్నాళ్ళకి తండ్రి రాకపోయేసరికి రమ కంగారుగా ఒక రోజు నాన్న ఎన్నాళ్ళయినా రారేమిటి? అక్కడ సరిగ్గా అన్నం తింటున్నారో, లేదో? మందులు సరిగ్గా వేసుకుంటున్నారో, లేదో? నని దిగులు పడుతున్నప్పుడే చంద్రమోహన్ మర్నాడు గోల్కొండలో వస్తున్నట్లుగా ఉత్తరం వచ్చింది

'ఏమిటి రమా! మొహం హండ్రెడ్ వాట్స్ బల్బుకి మల్లే వెలిగి పోతున్నది ఆ ఉత్తరం నాన్నగారి




దగ్గరనుంచేనా? ఎప్పుడు వస్తున్నారేమిటి?

రేపు గోల్కొండకి వస్తున్నారు ఆంటీ అని సమాదానం చెప్పింది రమ కాత్యాయినమ్మకి

మర్నాడు మధ్యాన్నం గోల్కొండ దిగిన చంద్రమోహన్ ఇంటికి రాగానే, అమ్మా రమా గుడ్ న్యూస్! నటరాజా చాల ఆనందకరమైన సంగతిరా! ఈ నెల పదిహేనో తేదిన 'టొరొన్‌టో' లో జరిగే సైన్సు సదస్సులో నన్ను పాల్గొనమంటూ అంతర్జాతీయ సంస్థ దగ్గర నుంచి, వెళ్ళమంటూ మా ఆఫీసు వాళ్ళు రాసి ఇక్కడ నుంచే వెళ్ళమంటూ టిక్కెట్లు, కొంత డబ్బు పంపించారురా ఈ ఆహ్వానం నాకు చాల గర్వకారణంరా!

'హార్టీ కంగ్రాచ్యులేషన్స్‌రా! అంటూ స్నేహితుడిని ఆనందంతో ఆలింగనం చేసుకున్నాడు నటరాజశాస్త్రి

'రమని కూడా నాతో తీసి కెడదామనుకుంటున్నానురా! దాన్ని ఇంతవరకు ఏ విదేశాలకు తీసి కెళ్ళ లేదు పెళ్ళి అయి అత్తారింటికి వెడితే నాతో ఎక్కడికి తీసుకు పోలేనుగా! ఆఖరిసారిగా దాన్ని నాతో తీసి కెడుదామను కుంటున్నాను

అది మంచిదే ఒకసారి నీతో తీసికెళ్ళి దేశాలన్నీ చూపించుకురా పెళ్ళి చేసేంతలోగా! అన్న నటరాజశాస్త్రిని చూస్తూ, ఎంతైనా నువ్వు మగపిల్లల తండ్రివి నేను ఆడపిల్ల తండ్రిని. మరి నేనే అడగాలిగా! మా రమ మీకందరికి నచ్చిందా? ఏం అమ్మా, మా రమ ఈ ఇంటి కోడలుగా వచ్చే అదృష్టం వుందా?

'అయ్యో! అట్లా అనకండి అన్నయ్యగారూ!'రమని ఈ ఇంటి కోడలుగా చేసుకునే భాగ్యం మాకుందా? మెరిసే కళ్ళతో కాత్యాయినమ్మ సమాధానం చెప్పింది

అవును [illegible] చంద్రం, కాత్యాయిని అన్నట్లుగానే రమని కోడలు[illegible] [illegible]కు మాకు అదృష్టం వుండాలి కాసేపు మాట్లాడకుం[illegible] వూరుకుని, "మరి



సంక్రాంతి బొమ్మల కొలువు (ఫోటో : బొనేపల్లి మురళి)

# కర్మ సన్యాస యోగం

మా ఇద్దరబ్బాయిలలో ఎవరిని నువ్వు అల్లుడిగా చేసుకోదల్చుకున్నావు అని భార్య వైపు చూసారాయన భర్త చూపులను అర్థం చేసుకున్నట్లుగా ఆమె తల ఆడించింది

అది రమ ఇష్టం మరి నీ ఇద్దరు కొడుకులు రమనే చేసుకోవాలంటే రమ ధర్మ సంకట స్థితిలో ఇరుక్కుంటుంది అందుకనే మేము టొరొన్టొ కాన్ఫరెన్సు తిరిగి వచ్చినాక తిరుపతి వెళ్ళి అక్కడ దేముడి దగ్గర పువ్వువేసి అడుగుదామనుకుంటున్నానురా! ఈ పద్ధతి మీ ఇద్దరికీ సమ్మతమేగా!

'నిరభ్యంతరంగా!" భార్యాభర్తలిద్దరు ఒకే సారి అన్నారు

ఆ రాత్రి కాత్యాయినమ్మ భర్తతో స్వామిని అడిగి నిశ్చయించే కంటే శివరాముడు అసలు పెళ్ళి చేసుకుంటాడో లేదో అడిగి తెలుసుకుని వాడు చేసుకోనంటే ఫణికి రమకి పెళ్ళి నిశ్చయం చేస్తే మంచిదికదా! అక్కడ రమ శివరాముడి కంటూ చెప్పి చేసుకోనన్నా, దేముడి ఇచ్ఛ అంటూ చేసుకున్న తరువాత సన్యాసుల్లో కలిస్తే! మన వంశ పారంపర్యం గురించి తెలిసి కూడా రమని శివరాముడి కిచ్చి పెళ్ళి చేస్తే ఆ పాపం మనకంటుకుంటుంది ఆ పిల్ల ఉసురు మనకి తగులుతుంది

కాత్యాయినీ, నువ్వు అనవసరంగా ఏవేవో ఊహించుకుని మనస్సు పాడు చేసుకోకు సర్వం తెలిసిన ఆ పరమాత్మకి శివరాముడు సన్యాసి అవుతాడని తెలీదా? తెలిసిన ఆ బగవంతుడు ఫణినే రమ పెళ్ళి చేసుకోవాలని ఆదేశిస్తాడు

తండ్రి కూతుళ్ళు హైద్రాబాదులో ప్లేన్ ఎక్కి బొంబాయి ఢిల్లీల మిదుగా భారత దేశాన్ని దాటి విదేశంలో అడుగు పెట్టి మాన్ట్రియల్ మిదుగా 'టొరొన్టొ' చేరుకుని అక్కడ జిరిగిన సదుస్సులో పాల్గొని అక్కడి చుట్టు పక్కల చూడ వలసిన ప్రదేశాలన్నీ చూసి మళ్ళీ 'మాన్ట్రియల్' వచ్చి జూన్ ఇరవై మూడో తేది పొద్దుటి టొరొన్టొలో బయలుదేరే 'కనిష్క' లో భారత దేశానికి తిరిగి వస్తున్నారు

జూన్ ఇరవై మూడో తేది రాత్రి ఏడు గంటలకు నటరాజ శాస్త్రి దంపతులు హాలులో కూర్చుని టి వి చూస్తున్నారు

'ఇదొక ముఖ్య ప్రకటన ఈ రోజు పొద్దున 'టొరొన్టొ' విమానాశ్రయంలో బయలుదేరిన ఎయిర్ ఇండియా జెంబొ జెట్ సెవెన్ ఫోర్ సెవెన్' కనిష్క' మాన్ట్రియల్‌లో ఆగి మళ్ళీ బయలు దేరి నలభై అయిదు నిముషాలకి లండన్ విమానాశ్రయానికి చేరుతుందనగాను, అట్లాంటిక్ మహాసముద్రం మిద ముప్పై ఒక్క అడుగుల పైన ప్రయాణం చేస్తున్న 'కనిష్క' జింబొ జెట్ అక్కడి కాలమాన ప్రకారం ఎనిమిది గంటల పదమూడు నిముషాలకు, బారతీయ కాలమాన ప్రకారం పన్నెండు గంటల నలభై మూడు నిముషాలకు బాంబు పేలుడుకి గురై ఐర్లాండు రేవు పట్టణం 'కార్కె' కు సమిపాన అట్లాంటిక్ సముద్రంలో పడి అందులో ప్రయాణం చేస్తున్న విమాన సిబ్బందితో సహా మూడు వందల ఇరవై తొమ్మిది మంది మరణించి వుండవచ్చునని తెలియ చెయ్యడానికి విచారిస్తున్నాము ఆరోజు పొద్దునే రమ తండ్రితో సహా ఆ విమానంలో బయలు దేరి ఢిల్లీ నుంచి హైద్రాబాదు వస్తున్నట్లుగా టెలిగ్రాం అందుకున్న నటరాజ శాస్త్రి దంపతులు ఆ వార్త విని ఇద్దరు శిలలు మాదిరిగా అయిపోయారు

కొంచెం సేపటికి తెప్పరిల్లుకున్న కాత్యాయి నమ్మ బర్తని పట్టుకు వూపుతూ ఏమండీ రమ మి స్నేహితుడు ఈ విమానంలో నేనా వస్తున్నట్లు టెలిగ్రాం ఇచ్చింది ?' అంటూ అడిగింది

బార్య ప్రశ్నకి తెప్పరిల్లుకున్న శాస్త్రి 'ఆ ఆ ఏమిటన్నావు?' అంటూ అడిగితే కాత్యాయినమ్మ తిరిగి అదే ప్రశ్న అడిగింది

'ఆ ఏమో ! ఏది ఆ టెలిగ్రాం పట్టుకురా! మళ్ళీ చూస్తాను అన్న బర్త చేతిలో టెబుల్ మిదున్న టెలిగ్రాం కాగితం ఇచ్చింది అది విప్పి చదివి ఆ వాళ్ళు ఇదే విమానంలో నే ఎక్కారు కాత్యాయినీ " అంటూ గుప్పెట్లో మొహం దాచుకున్నారు

రమ, చంద్రమోహన్‌ల పాస్‌పోర్టులలో ఇచ్చిన విలాసం ప్రకాం వారి శవాలను గుర్తుపట్టడానికి రమ్మంటూ నటరాజ శాస్త్రికి ఢిల్లీ 'ఎయిర్-ఇండియా' ఆపీసు నుంచి టెలిగ్రాం వచ్చింది, ఆ టెలిగ్రాం చూసుకున్న ఆ దంపతుల దుఃఖానికి ఆనకట్ట ఎవరు కట్టలేక పోయారు

కాత్యాయినీ, శివరాముడికి పరిక్షలు, ఇప్పుడు వాడికి సెలవు దొరకదు ఫణిని పది రోజులు సెలవు పెట్టమని మేమిద్దరము వెళ్ళి వస్తాము అని చెప్పి శాస్త్రి చిన్న కొడుకుని తీసుకుని ఢిల్లీ చేరుకుని, అక్కడ విమానాశ్రయం అదికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 'కార్క్' రేవు పట్టణం చేరుకున్నారు

రమ చంద్రమోహన్‌ల శవాలను గుర్తు పట్టి అక్కడే వాళ్ళిద్దరిని దహనం చేసి, తండ్రి కొడుకులిద్దరు పుట్టెడు దుఃఖాన్ని మోసుకుంటూ ఇంటికి తిరిగి వచ్చారు

హా! ఆ పాడు దేముడికి కళ్ళు కుట్టినయ్యి ఎంతో ఆనందంగా వున్న కుటుంబంలోకి వచ్చి మరింత సంబరం ఇచ్చే కోడలవుతుందను కుంటె ఇట్లా ఆ భగమంతుడు అన్యాయం చేసేసాడు అన్యాయంగా తన పొట్టన పెట్టుకుంది మృత్యువు ! సణుక్కుంటూ కళ్ళు తుడుచుకుంటూ పని చేస్తోంది పనిమనిషి

శివరాముడు ఏదో ఒప్పుకి పూజ చేస్తున్నాడే కాని ఇది వరకు మల్లే గొంతెత్తి పాడుతూ దేముడిని స్తుతించడం మానేసాడు కాత్యాయినమ్మ రోజూ నైవేద్యం వండుతోంది పూజాగృహంలోకి తీసుకొచ్చి పెట్టి బగవంతుని ముందర సాష్టాంగ పడి నప్పుడు తల్లి కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నదని ఎగసి పడే ఆ వీపుని చూసి అర్థం చేసుకునే వాడు శివరాముడు కర్పూర హారతి తీసుకనెందుకు ఫణి, నటరాజ శాస్త్రి వస్తున్నారు హారతి వెలుగులో వా కళ్ళకొలకులలోని నీళ్ళు స్పష్టంగా చూడకలుగుతున్నాడు

ఫణి, శివరాముడు పది గంటలకు అన్నాలు తిని ఎవరి వృత్తి మిద వాళ్ళు వెళ్ళిపోయారు

కాత్యాయినమ్మ దీపారాధనలో నూనె పొయ్యడానికి పూజా గృహంలోకి వెళ్ళింది వంగి నూనె పోస్తున్న ఆమె కంటికి సెమ్మెకింద నాలుగుగా మడిచి పెట్టిన ఒక కాగితం కనిపించింది అయ్యో ఇదేమిటి శివుడు ఏదో వ్రాసి పెట్టినట్టున్నాడే అనుకుంటూ వణికే చేతులతో దీపారాధన సెమ్మెకిందనుంచి ఆ వుత్తరం తీసి విప్పి చదువుతోంది

'ప్రియమైన అమ్మా నాన్నలకు, శివరాముడు వ్రాసిందే, ఏం రాసాడో' అన్న దిగులుతో గుండెలు చిక్క పట్టుకుని అక్కడున్న ఎటమీద చతికల పడి చూపులను అక్షరాల మీదికి ప్రసరింప చేసింది

'అమ్మా, నోరు తెరిచి చెప్పలేని విషయాలు ఎన్నో పేపరు మీద కలం పెట్టడం ద్వారా తెలియ చెయ్యవచ్చును

అమ్మా రమ మనింటికి ఇందుకొచ్చిందా అని బాదపడుతున్నావు రమ మనల్ని బాదపెట్టడానికి రాలేదమ్మా రమ ఎందుకొచ్చింది నేను చెప్తానమ్మా వేదాంతి నైన నన్ను ఈ ప్రాపంచికం లోకి పడెయ్యడానికే రమ మనింటికి వచ్చిందమ్మా తల్లివైన నిన్ను ఏ పరస్త్రీ వంక నైనా కన్నెత్తి చూడని నేను మూడు నెలల నుంచి రమ సహచర్యంలో పురుషుని జీవితానికి 'ఒక తోడు అవసరమని, నాతో పాటు పొద్దునే లేచి పూలు కోసి, నేను చేసే పూజలో పాల్గొని రమ నాకు తెలియ చెప్పింది రమ అందం బుద్ధీ చాతుర్యం నన్ను అమితంగా ఆకర్షించినయ్యి ఆమెనే పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించు కున్నాను కాని రమ నాకా అవకాశం ఇవ్వకుండా తన దోవన తను వెళ్ళిపోయింది ఇప్పుడు పూజ చేస్తున్నాను కాని నా మనస్సులో భక్తి భావం లేదు నాకో స్త్రీ తోడు కావాలనిపిస్తోంది స్త్రీ సహకారం లేనిదే పురుషుడు ఏమిచెయ్యలేడని నాకు బాగా అర్థం అయింది నాకు ఈడు జోడు సరిపోయిన అమ్మాయిని చూసి పెళ్ళి చెయ్యవలసిన బాధ్యత తల్లిదండ్రులైన మీదే' ఆ ఉత్తరం చదివిన కాత్యాయిని ఆనందం వర్ణనాతీతం

ఆ ఉత్తరం చేత పట్టుకుని బయటికి వచ్చిన కాత్యాయినమ్మ భర్తని వెతుక్కుంటూ ఏమండోయ్, ఏమండోయ్, ఈ ఉత్తరం చూడండి

పూజలు పునస్కారాలు అంటూ మొదలుపెట్టి సన్యాసుల్లో కలిసి పోతాడనుకున్న మన శివుడు పెళ్ళి చేసుకుంటాడుటండి మన్ని పిల్లని చూడమంటున్నాడండి

చేతిలో ఉత్తరంతో మెట్లు దిగివస్తున్న నటరాజ శాస్త్రి భార్య మాటలకు ఆశ్చర్యపోతూ భార్య దగ్గరగా వచ్చి ఏమిటి శివరాముడూ ఉత్తరం వ్రాసాడా' ఇదిగో ఫణి రాసాడు ' అంటూ తన చేతిలోని ఉత్తరం భార్య చేతిలో పెడుతుంటే, ఏమిటి ఫణి రాసాడా? అని ఆశ్చర్యపోతూ తన చేతిలో ఉత్తరం ఆయన చేతిలో పెట్టింది

మళ్ళీ గుండె గట్టిగా కొట్టుకుంటుండగా వణికే చేతులతో ఫణి ఉత్తరం చదువుతోంది

ప్రియమైన అమ్మా నాన్నల పాదపద్మములకు నమస్కారములు,

ఈ ఉత్తరం మీ చేతికి అందేసరికి నేను చాల దూరం వెళ్ళిపోయి ఉంటాను ఇట్లా నేను చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోతున్నందుకు మీకు చాల బాధ కలిగించిన వాడనవుతానని నాకు తెలుసును అందుకు నన్ను క్షమించండి

•

అమ్మా రమ మనింటికి ఎందుకొచ్చిందని రోజూ ఎన్నోసార్లు అనుకుంటూ బాధపడుతున్నావుగా" నాలో జ్ఞాన దీపం వెలిగించేందుకే వచ్చిందమ్మా! మూడు నెలలు మనింట్లో వుండి, మనందరిని తన ప్రేమ పాశంతో బంధించింది 'నేను ఆమె వైపు ఆకర్షితుడైనాను ప్రతిఇల్లు సుఖసంతోషాలతో వుండాలంటే భార్య ఉండాలి రమనే పెళ్ళి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నాను రమతో మాట్లాడుతూంటే నాకు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు ఆమె వాక్ చాతుర్యం అందం రెండు నన్ను బాగా ఆకర్షించినయ్యి

కాని కాని అతి భయంకరంగా ఉబ్బిపోయిన ఆ అందమైన శరీరం చూసినప్పుడే జీవితం మీద అసహ్యం, విరక్తి కలిగినయ్యి నాలో! ఉబ్బిపోయిన ఆ శరీరం అగ్నికి ఆహుతి అవుతూంటే ఈ ఆకర్షణలు, ప్రేమల్లు, పాశాలు అన్నీ క్షణభంగురాలని తెలిసినప్పుడే అనుకున్నాను ఇంత క్షణభంగురమైన జీవితం' మీద ఆశలు పెంచుకోవద్దని నాకు తెలియచేసేందుకే రమ మనింటికి వచ్చిందని

ఆ క్షణంలోనే నాలోని అజ్ఞానం నశించిపోయినప్పటికి నేని నిశ్చయానికి రావడానికి ఇన్నాళ్ళు పట్టింది నాకి జీవితం మీద ఏ ఆశాలేదు సంసారం లంపటంలో చిక్కుకోబోయే నన్ను ఆ లంపటంలో చిక్కుకోకుండా తప్పించడానికే రమ వచ్చిందమ్మా!

నిన్ననే నా రాజీనామా కాగితం ఆఫీసులో ఇచ్చేసాను నన్ను వెతికే ప్రయత్నాలు ఏమి చెయ్యొద్దు నేను జ్ఞానవంతుడైయ్యేందుకు నన్ను ఆశీర్వదించవలసందిగా వేడుకొంటున్నాను

ఫణి

ఆనాడు బుద్ధుడు జరామృత్యువులను చూసి జీవితం మీద విరక్తితో భార్యా బిడ్డలను, తల్లిదండ్రులను రాజ్యాన్ని అన్ని సౌఖ్యాలను తృణప్రాయంగా త్యజించి అర్ధరాత్రి ఇంటి నుంచి చెప్పకుండా వెళ్ళిపోతే శుద్ధోదనా దంపతులు ఎట్లా విలపించారో అంతకు రెట్టింపు దుఃఖానికి గురైనారు నటరాజ శాస్త్రి దంపతులు

ఇద్దరు కొడుల ఇద్దరి ఉత్తరాలు ఇద్దరు చెరో చేతిలో పట్టుకొని, సన్యసిస్తాడనుకున్న కొడుకు గృహస్థుగా మారడానికి నిర్ణయించుకున్నందుకు ఒక కంట ఆనందబాష్పాలు, పెళ్ళి చేసుకుని పిల్లా పాపలతో కలకలాడుతాడనుకున్న కొడుకు సన్యాసుల్లో కలిసిపోయినందుకు రెండో కంట దుఃఖాశ్రువులు కారుస్తూ నిలబడిపోయారు □


నూతన సంవత్సర శుభాకాంక్షలతో
శ్రీవంశీకృష్ణవారి
వినూత్న నవలా దీపికలు!
డిశంబర్ 21 విడుదల!

అడ్వాన్సుతో పాటు
నేడే మీ ఆర్డరు
పంపండి!

చందు సోంబాబు
ఇదిగో కన్నీరు తోసిఖుళ్ళు పట్టండి - రూ 26/-
యం ఓ చైతన్య
శిథిల సోహాలు (అపన సీరియల్) .. రూ 18/-
దమయంతీ చౌదరి ప్రేమాగ్ని . . రూ 13/-
పాలకోడేటి సత్యనారాయణరావు
ప్రేమ సంజీవని . . . రూ 12/-

శ్రీవంశీకృష్ణ పబ్లికేషన్స్
గాంధీనగర్, విజయవాడ-3 ఫోన్.74331

నవంబర్ లో
విడుదలయ్యాయి!
కొద్ది కాపీలే వున్నాయి!
యర్రంశెట్టి శాయి
హనీమూన్ రూ 17
చందు సోంబాబు
క్రాంతి రూ 24/-

త్వరలో విడుదల!
చందు సోంబాబు మిస్టర్ మాన్‌స్టర్